నమస్తే తెలంగాణ
Telangana Today

# నిపుణ

నమస్తే తెలంగాణ
హైదరాబాద్, శుక్రవారం 13 డిసెంబర్ 2024
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna



# క్లాట్ -2025 కౌన్సెలింగ్ ఇలా..

### కౌన్సెలింగ్ ప్రక్రియ

- CLAT 2025 ఫైనల్ ఆన్సర్ కీ, స్కోర్ కార్డులు విడుదలైన తరువాత, విద్యార్థులు కౌన్సిలింగ్ ప్రక్రియను ప్రారంభించడానికి సిద్ధంగా ఉండాలి. CLAT కన్సార్టియం స్టెప్-బై-స్టెప్ ప్రక్రియ, అర్హత ప్రమాణాలు, ముఖ్యమైన తేదీల గురించి ఒక సమగ్ర నోటిఫికేషన్ జారీ చేసింది.

**రిజిస్ట్రేషన్ ఎవరు చేసుకోవాలి?**

- CLAT మెరిట్ జాబితా ప్రకారం అర్హత గల ర్యాంక్ ఉన్న అభ్యర్థులు మాత్రమే కౌన్సిలింగ్ కోసం నమోదు చేసుకోవడానికి ఆహ్వానాన్ని అందుకుంటారు. ఇది ఈ-మెయిల్, SMS రూపంలో, CLAT పోర్టల్‌లో విద్యార్థుల లాగిన్ ద్వారా కనిపిస్తుంది.

**ముఖ్యసూచన :**

- కారణాలు ఏవైనా మీరు ఈ-మెయిల్ లేదా SMS అందుకోకపోయినా, CLAT విద్యార్థి ఖాతాలో లాగిన్ అవ్వండి. అక్కడ ఆహ్వాన లింక్ కనిపిస్తే మీరు అర్హులే. లింక్ కనిపించకపోతే మీరు అనర్హులు.

**ముఖ్య తేదీలు**

- ప్రారంభ తేదీ : 2024, డిసెంబర్ 9 సాయంత్రం 4 PM
- చివరి తేదీ: 2024, డిసెంబర్ 20 రాత్రి 10 గంటలు

నమోదు చేయడానికి ఈ రెండు ప్రధానం

1. NLU ప్రాధాన్యతలను అప్డేట్ చేయండి

- ప్రాధాన్యతలను కోర్సుల వారీగా ఎంచుకోవాలి అంటే ఒకటే NLUలో B.A. LLB, BBA LLB ఉంటే వాటిని రెండుగా ఎంచుకోవాలి. అలా కనీసం 15 కోర్సుల ఎంచుకోవాలి అయితే మొత్తం 35 కోర్సుల వరకు ఎంచుకోవచ్చు.
- డిసెంబర్ 20 వరకు ఎన్ని సార్లు అయినా ప్రాధాన్యతలను మార్చుకోవచ్చు. చివరి నిమిషంలో ఉంచిన ప్రాధాన్యతలే ఆటోమేటిక్‌గా లాక్ అవుతాయి.

2. కౌన్సిలింగ్ ఫీజు చెల్లించండి

- జనరల్ కేటగిరీ (General): రూ.30,000
- రిజర్వ్‌డ్ కేటగిరీలు (SC, ST, OBC, BC, EWS, PWD): రూ.20,000
- ఈ రెండు స్టెప్స్ పూర్తి చేయడంతో నమోదు ప్రక్రియ విజయవంతం అవుతుంది.




**మెరిట్ లిస్ట్ & సీటు కేటాయింపు**

- 2024, డిసెంబర్ 26న మొదటి మెరిట్ జాబితా విడుదల తర్వాత అభ్యర్థులకు మూడు ఆప్షన్లు అందుబాటులో ఉంటాయి..
- ఫ్రీజ్ (Freeze): కేటాయించిన సీటుతో సంతృప్తిగా ఉండి సంబంధిత NLUకి చేరిక కోసం.
- ఫ్లోట్ (Float): ప్రస్తుతం కేటాయించిన సీటును నిర్ధారించుకుని, తర్వాతి రౌండ్లలో మంచి NLU లభించే అవకాశం కోసం ఎదురుచూడండి.
- నిష్క్రమణ (Exit): కౌన్సిలింగ్ ప్రక్రియ నుంచి పూర్తిగా ఎగ్జిట్ అవ్వండి.

**సీటు కేటాయింపు తర్వాత ఎంపికలు**

1. ఫ్రీజ్ (Freeze) :

- కేటాయించిన సీటుతో సంతృప్తిగా ఉన్నారా? అయితే 'ఫ్రీజ్' ఆప్షన్ ఎంచుకోండి.
- మీరు ఒకసారి ఫ్రీజ్ ఆప్షన్ ఎంచుకుంటే మిగతా రౌండ్లలో పరిగణనలోకి రారు (మొత్తం 5 రౌండ్లు ఉంటాయి).

**ఉదాహరణ :** మీరు మొదటి రౌండ్లో ఫ్రీజ్ చేసుకుంటే మిగిలిన 2-5 రౌండ్లలో పరిగణించరు.

2. ఫ్లోట్ (Float)

- ప్రస్తుతం కేటాయించిన సీటును నిర్ధారించుకుంటూ మంచి NLU కోసం చూస్తున్నట్లయితే 'ఫ్లోట్' ఎంచుకోండి.
- ఇలా చేయడం వల్ల మంచి NLU దొరికితే మీ సీటు అప్‌గ్రేడ్ అవుతుంది. లభించకపోతే ప్రస్తుత సీటు ఉంటుంది.

**గమనిక :** 'ఫ్రీజ్' లేదా 'ఫ్లోట్' ఆప్షన్ ఎంచుకోవాలంటే నిర్ధారణ ఫీజు (మొత్తం త్వరలో ప్రకటిస్తారు) చెల్లించాలి.

3. నిష్క్రమణ (Exit)

- మీరు కౌన్సిలింగ్ నుంచి పూర్తిగా బయటపడాలని భావిస్తే 'ఎగ్జిట్' ఆప్షన్ ఎంచుకోండి.
- ఇది ఎక్కడైనా నిష్క్రమణ చేయవచ్చు (ఏదైనా రౌండ్‌లో).

**విద్యాలయ ఫీజు చెల్లింపు తేదీలు**

- రౌండ్ 1-3లో సీటు ఫ్రీజ్ చేసుకున్నట్లైతే 2025, మే 14 నాటికి ఫీజు చెల్లించాలి.
- రౌండ్ 4-5లో సీటు ఫ్రీజ్ చేసుకుంటే 2025, జూన్ 10 నాటికి ఫీజు చెల్లించాలి.

**రీఫండ్ పాలసీ**

- ముందుగా ఫ్రీజ్ లేదా ఫ్లాట్ ఆప్షన్ ఎంచుకుని తర్వాత ఎగ్జిట్ ఎంచుకుంటే రీఫండ్ ఇలా ఉంటుంది..
- కౌన్సెలింగ్ ఫీజు తిరిగి చెల్లిస్తారు, కానీ నిర్ధారణ ఫీజు చెల్లించరు.
- 2025, మే 24 మధ్యాహ్నం 1 లోపు ఎగ్జిట్ అయితే పూర్తి కౌన్సిలింగ్ ఫీజు తిరిగి చెల్లిస్తారు.
- 2025, మే 24 మధ్యాహ్నం 1 తర్వాత ఎగ్జిట్ అయితే రూ. 5,000 పెనాల్టీగా కట్ చేసి మిగతా మొత్తం తిరిగి చెల్లిస్తారు.
- వెరిఫికేషన్ తర్వాత అనర్హత: సర్టిఫికెట్ వెరిఫికేషన్ సమయంలో అనర్హులు అని నిర్ధారించబడితే, రూ. 5,000 మినహాయిస్తారు.

**అవసరమైన పత్రాలు**

- 10వ తరగతి ఉత్తీర్ణత పత్రాలు
- CLAT 2025 అడ్మిట్‌కార్డ్
- కేటగిరీ సర్టిఫికెట్లు (SC, ST, OBC, PWD, EWS)
- డోమిసైల్ సర్టిఫికెట్ (అవసరమైతే)
- ఇంటర్ మార్క్స్ షీట్ (చివరి దశలో అందించవచ్చు)
- ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్, కండక్ట్ సర్టిఫికెట్ (చివరి దశలో అందజేయవచ్చు)

Sirisha Reddy
Director - Academics
Abhyaas Edu Technologies
+91 9849733780
+91 9949757235
www.lawprep.in



## వన్ నేషన్- వన్ సబ్‌స్క్రిప్షన్ పథకం (ONOS)




- ప్రముఖ యూనివర్సిటీల స్కాలర్ రీసెర్చ్ ఆర్టికల్స్(పరిశోధనా పత్రాలు), జర్నల్ ప్రచురణలకు దేశవ్యాప్తంగా యాక్సెస్ కల్పించాలన్న ఉద్దేశంతో కేంద్రం ఈ పథకానికి ఆమోదం తెలిపింది. 2025, 2026, 2027 వరుసగా మూడు క్యాలెండర్ సంవత్సరాలకు గానూ మొత్తం రూ.6,000 కోట్ల బడ్జెట్‌ను ఈ పథకానికి కేటాయిస్తూ క్యాబినెట్ ఆమోదం తెలిపింది.
- ఈ పథకం 2025, జనవరి 1 నుంచి ప్రారంభం కానుంది.

**ముఖ్యాంశాలు**

- ఈ పథకం పూర్తిగా డిజిటల్ రూపంలో అందుబాటులో ఉండటంతో పాటు, వినియోగం సులభంగా ఉంటుంది.
- ఈ పథకంతో దేశవ్యాప్తంగా విద్యారంగంలో రీసెర్చ్, ఆవిష్కరణలు మెరుగుపడనున్నాయి.
- దేశ విద్యారంగంలో పరిశోధన ఆధారిత సంస్కృతి పెంపొందుతుంది.
- ఈ పథకంలో భాగంగా ప్రభుత్వ యూనివర్సిటీలు, కాలేజీలు, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ప్రయోగశాలల్లో పరిశోధన, ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ఉపయోగపడనుంది.
- ఇప్పటికే ఉన్న 'అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్' (ఏఎన్ఆర్ఎఫ్) వంటి కార్యక్రమాలకు ఊతం ఇవ్వనుంది. దీంతో వికసిత్ భారత్@2047, జాతీయ విద్యా విధానం-2020 లక్ష్యాల సాధనలో ఉపయోగపడనుంది.
- వన్ నేషన్ వన్ సబ్‌స్క్రిప్షన్ పథకాన్ని ఇన్ఫర్మేషన్ అండ్ లైబ్రరీ నెట్‌వర్క్(INFLIBNET)తో పాటు స్వయంప్రతిపత్తి కలిగిన యూజీసీ ఇంటర్-యూనివర్సిటీ సెంటర్‌లతో సమన్వయం చేయడంతో కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న 6,300 ఉన్నత విద్యా సంస్థలు, పరిశోధనా కేంద్రాలకు ప్రయోజనం చేకూరనుంది.
- దాదాపు 1.8 కోట్ల మంది విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులు ఈ స్కీం ద్వారా ప్రయోజనం పొందనున్నారు.

## ఎడిల్గివ్-హురున్ ఇండియా ఫిలాంత్రఫీ జాబితా- 2024

- హురున్ ఇండియా విడుదల చేసిన ఎడెల్గివ్-హురున్ ఇండియా ఫిలాంత్రఫీ జాబితా- 2024లో ప్రముఖ టెక్ దిగ్గజం హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ ఫౌండర్ శివ్ నాడార్ 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.2,153 కోట్ల విరాళాలు ఇచ్చి మొదటి స్థానంలో నిలిచారు.
- ఈయన తర్వాత ముఖేష్ అంబానీ (రూ.407కోట్లు), బజాజ్ కుటుంబం (రూ.352 కోట్లు), కుమార్ మంగళం బిర్లా కుటుంబం (రూ.334 కోట్లు), గౌతమ్ అదానీ కుటుంబం (రూ.330 కోట్లు), నందన్ నీలేకణీ (రూ. 307 కోట్లు), కృష్ణ చివుకుల (రూ.228 కోట్లు), అనిల్ అగర్వాల్ కుటుంబం (రూ.181 కోట్లు), సుస్మిత & సుబ్రొతో బాగ్చి (రూ.179 కోట్లు), రోహిణి నీలేకణీ (రూ.154 కోట్లు) ఈ జాబితాలో టాప్ 10లో నిలిచారు.
- గత ఆర్థిక సంవత్సరంలో రూ.154 కోట్ల విరాళాలు అందజేసి మహిళల్లో ఇన్ఫోసిస్ కో ఫౌండర్ నందన్ నీలేకణీ సతీమణి రోహిణి నీలేకణీ మొదటి స్థానంలో నిలిచారు.
- రోహిణి నీలేకణీ ఫిలాంత్రఫీస్ ఫౌండేషన్ ద్వారా మారుమూల ప్రాంతాల్లో సేవలందిస్తున్న సంస్థలకు, పర్యావరణ సుస్థిరత కోసం విరాళాలు అందజేస్తుంటారు.
- జెరోధా కో ఫౌండర్ నిఖిల్ కామత్ పిన్న వయస్కుడిగా మొదటి స్థానంలో నిలిచారు. మానసిక ఆరోగ్యం, ఆర్థిక అక్షరాస్యత, విద్యా రంగం కోసం విరాళాలు ఇస్తారు.

**ముఖ్యాంశాలు**

- గత ఆర్థిక సంవత్సరంలో ఎడిల్ గివ్ హురున్ ఇండియా ఫిలాంత్రఫీ లిస్ట్ -2024లో 203 మంది రూ.8,783 కోట్ల విరాళాలు ఇచ్చారు. రెండేళ్ల క్రితంతో పోలిస్తే 55 శాతం విరాళాలు పెరిగాయి.
- 18 మంది దాతలు రూ.100 కోట్ల పై చిలుకు విరాళాలు ఇచ్చారు. 30 మంది దాతలు రూ.50 కోట్ల పై చిలుకు (2019 నుంచి 125 శాతం వృద్ధి), 61 మంది దాతలు రూ.20 కోట్ల పై చిలుకు (ఐదేండ్ల క్రితంతో పోలిస్తే 128 శాతం వృద్ధి) విరాళాలు అందజేశారు.
- అగ్రగామి-10 మందిలో ఇద్దరు మహిళలు రోహిణి నీలేకణీ, సుస్మిత బాగ్చి ఉన్నారు. 2023-24లో విద్యా రంగానికి అధికంగా వెచ్చించగా, వైద్య సేవలు, గ్రామీణాభివృద్ధి తదుపరి స్థానాల్లో ఉన్నాయి.

**కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) పాత్ర:**

- మన దేశంలో వాణిజ్య సంస్థలు కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కింద తమ వార్షిక నికర లాభాల్లో కనీసం 2% సొమ్మును తప్పక వెచ్చించాలి.

సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ,
హైదరాబాద్

### విద్య, ఉద్యోగ సమాచారం

## రైట్స్ లిమిటెడ్‌లో..

**రైట్స్ లిమిటెడ్‌లో రెగ్యులర్/ కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 4
- పోస్టులు: అసిస్టెంట్ మేనేజర్
- అర్హతలు: పోస్టును బట్టి సంబంధిత విభాగంలో పీజీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: జనవరి 8
- వెబ్‌సైట్: https://www.rites.com

## రాష్ట్రీయ కెమికల్స్‌లో..

**రాష్ట్రీయ కెమికల్స్ అండ్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్‌లో అప్రెంటిస్ ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 182
- పోస్టులు: గ్రాడ్యుయేట్ అప్రెంటిస్, టెక్నీషియన్ అప్రెంటిస్, ట్రేడ్ అప్రెంటిస్
- విభాగాలు: కెమికల్, సివిల్, కంప్యూటర్, మెకానికల్ తదితరాలు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: డిసెంబర్ 24
- వెబ్‌సైట్: https://www.rcfltd.com

## ఎన్ఐటీటీటీఆర్‌లో...

**భోపాల్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ టీచర్స్ ట్రెయినింగ్ అండ్ రీసెర్చ్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 24
- పోస్టులు: అసోసియేట్ ప్రొఫెసర్, స్టోర్ పర్చస్ ఆఫీసర్, స్క్రిప్ట్ రైటర్, జూనియర్ స్టెనోగ్రాఫర్, ప్లంబర్ తదితరాలు
- దరఖాస్తు: వెబ్‌సైట్‌లో
- చివరితేదీ: జనవరి 12
- వెబ్‌సైట్: www.nitttrbpl.ac.in

**పోటీ పరీక్షల ప్రత్యేకం**

- చరిత్ర బిట్స్, పాలిటీ బిట్స్

కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# ఇండియన్ మిలిటరీ హెరిటేజ్ ఫెస్టివల్ ఏ నగరంలో జరిగింది?

**పోటీ పరీక్షల ప్రత్యేకం**
**కరెంట్ అఫైర్స్**

### డిసెంబర్ 11 తరువాయి..

11. డిజిటల్ ఇండియా కామన్ సర్వీస్ సెంటర్ ప్రాజెక్టును ఏ మంత్రిత్వ శాఖ ప్రారంభించింది?
 1) ఇండియా 2) బ్రెజిల్
 3) దక్షిణాఫ్రికా 4) యూఎస్ఏ
12. ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇన్‌స్టిట్యూషన్స్ బ్యూరో ద్వారా ఐఎఫ్‌సీఐ లిమిటెడ్ ఎండీ, సీఈవోగా ఎవరు నియమితులయ్యారు?
 1) రాహుల్ బేవ్ 2) అమితాబ్
 3) ప్రణవ్ చౌడా 4) అశోక్ చౌదరి
13. రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో హో భాషను చేర్చాలని ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి డిమాండ్ చేశారు?
 1) మణిపూర్ 2) అసోం
 3) నాగాలాండ్ 4) మిజోరం
14. సుప్రీంకోర్టు రాజస్థాన్‌లో ఏ సంవత్సరం నాటికి బాల్యవివాహాల నిర్మూలనను లక్ష్యంగా చేసుకుంది?
 1) 2040 2) 2035
 3) 2030 4) 2028

| జవాబులు | | | |
|---|---|---|---|
| 11. 2 | 12.1 | 13.2 | 14.3 |

1. ఏ బ్యాంకు తన కస్టమర్ల కోసం నో యువర్ కస్టమర్ అప్‌డేట్ ప్రక్రియ సులభతరం చేయడానికి ఆన్‌లైన్ రీ కేవైసీ సేవను ఆవిష్కరించింది.
 1) ఎస్ బ్యాంక్ 2) కెనరా బ్యాంక్
 3) ఇండియన్ బ్యాంక్
 4) ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
2. ప్రముఖ జానపద గాయని, బీహార్ కోకిల శారదా సిన్హా 72 ఏళ్ల వయస్సులో మరణించారు. ఆమెకు పద్మభూషణ్ ఎప్పుడు ప్రదానం చేశారు?
 1) 2016 2) 2017
 3) 2018 4) 2019
3. వార్తల్లో కనిపించే బీదర్ కోట ఏ రాష్ట్రంలో ఉంది?
 1) కర్ణాటక 2) మహారాష్ట్ర
 3) రాజస్థాన్ 4) మధ్యప్రదేశ్
4. 4వ ఎల్‌జీ హార్స్‌పోలో కప్ 2024 ఎక్కడ ప్రారంభించారు?
 1) లడఖ్ 2) జైపూర్
 3) ముస్సోరి 4) సిమ్లా




5. ఇటీవల వార్తల్లో నిలిచిన ఒకినావిసియస్ ఏ జాతికి చెందినది?
 1) బటర్‌ఫ్లై 2) ఫిష్
 3) స్పైడర్ 4) ఫ్రాగ్
6. ఇంటర్నేషనల్ సోలార్ అలయన్స్ ఈవెంట్‌లో హైలైట్ చేసిన అగ్రివోల్టాయిక్ ఫార్మింగ్ అంటే ఏమిటి?
 1) The simultaneous of land for agriculture and solar energy generation
 2) The practice of growing crops with no water usage
 3) Growing crops in Underground farms
 4) None of the above
7. ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్ దేనితో భాగస్వామ్యమై 400 మిలియన్ల డాలర్ల రుణాన్ని పెట్టుబడిగా పెట్టింది?
 1) ముత్తూట్ ఫైనాన్స్
 2) బజాజ్ ఫైనాన్స్
 3) పూనవాల ఫిన్‌కార్ప్
 4) సుందరమ్ ఫైనాన్స్
8. క్యాన్సర్ నివారణ, క్యాన్సర్‌ను గుర్తించడం, చికిత్స చేయడంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఏటా జాతీయ క్యాన్సర్ అవేర్‌నెస్ డే గా ఏ తేదీన నిర్వహిస్తున్నారు?
 1) నవంబర్ 2 2) నవంబర్ 7
 3) నవంబర్ 11 4) నవంబర్ 19
9. మౌంట్ లెవోటోబీ లకీ లాకీ అగ్నిపర్వతం ఏ దేశంలో ఉంది?
 1) నార్త్ కొరియా 2) ఇండోనేషియా
 3) జపాన్ 4) క్లెఫ్ట్
10. చైనా సరిహద్దు తూర్పు ప్రాంతంలో సంసిద్ధతను పెంచేందుకు నవంబర్ 8 నుంచి ముఖ్యమైన ట్రై-సర్వీసెస్ సైనిక వ్యాయామం ఏ పేరుతో నిర్వహించనున్నారు?
 1) పూర్వప్రహ 2) మిలిటరీ స్ట్రయిక్
 3) విజయ ప్రభ 4) పూర్వి ప్రహర్
11. సుల్తాం గంజ్ రైల్వే స్టేషన్‌కు అజైబినాథ్ థామ్ గౌరవార్థం పేరు మార్చిన రైల్వే స్టేషన్ ఏ రాష్ట్రంలో ఉంది?
 1) ఉత్తరప్రదేశ్ 2) బీహార్
 3) మధ్యప్రదేశ్ 4) కర్ణాటక
12. అధిక రిజల్యూషన్ మల్టీస్పెక్ట్రల్ కెమెరాతో కూడిన జిమ్సాట్-2 ఉపగ్రహాన్ని ఇటీవల రష్యా సహకారంతో ప్రయోగించిన దేశం పేరేంటి?
 1) నమీబియా 2) ఇరాన్
 3) జింబాబ్వే 4) మంగోలియా
13. చైనాలోని జింగ్‌షాన్‌లో జరిగిన సాఫ్ట్ టెన్నిస్ చాంపియన్‌షిప్‌లో తనుశ్రీ పాండే ఏ పతకాన్ని కైవసం చేసుకుంది?
 1) గోల్డ్ 2) సిల్వర్
 3) బ్రాంజ్ 4) ఏదీకాదు
14. వరల్డ్ ట్రావెల్ మార్కెట్ 2024 ఈవెంట్‌కు హోస్ట్‌గా ఉన్న నగరం?
 1) పారిస్ 2) న్యూఢిల్లీ
 3) దుబాయ్ 4) లండన్

| జవాబులు | | | | |
|---|---|---|---|---|
| 1.4 | 2.3 | 3.1 | 4.1 | 5.3 |
| 6.1 | 7.2 | 8.2 | 9.2 | 10.4 |
| 11.2 | 12.3 | 13.2 | 14.4 | |

1. ఒక స్టేషన్ పేరు అజైబినాథ్ థామ్‌గా మార్చారు. ఇది ఏ రాష్ట్రంలో ఉంది?
 1) బీహార్ 2) ఉత్తరప్రదేశ్
 3) గుజరాత్ 4) కేరళ
2. భారత సైన్యంలోకి ప్రవేశించిన దేశీయంగా రూపొందించిన, తయారు చేసిన మెషిన్ పిస్టల్ పేరు ఏమిటి?
 1) సాజక్ 2) అస్మీ
 3) రాణి 4) అవని
3. ఇండియన్ మిలిటరీ హెరిటేజ్ ఫెస్టివల్ ఏ నగరంలో జరిగింది?
 1) జామ్‌నగర్ 2) లక్నో
 3) న్యూఢిల్లీ 4) హైదరాబాద్
4. లెఫ్టినెంట్ గవర్నర్ బీడీ మిశ్రా నాలుగో ఎల్జీ హార్స్ పోలో కప్ 2024ను ప్రారంభించారు. ఇది ఎక్కడ జరిగింది?
 1) లడఖ్ 2) హిమాచల్ ప్రదేశ్
 3) ఉత్తరాఖండ్ 4) కర్ణాటక
5. డెడికేటెడ్ సెమీ కండక్టర్ పాలసీని అమలు చేసిన మొదటి రాష్ట్రం?
 1) మధ్యప్రదేశ్ 2) గుజరాత్
 3) రాజస్థాన్ 4) తెలంగాణ
6. మొదటి డిజిటల్ పాపులేషన్ క్లాక్‌ను ఏ నగరంలో ఆవిష్కరించారు?
 1) హైదరాబాద్ 2) బెంగళూరు
 3) చెన్నై 4) ముంబయి
7. Q3 2024లో యూనిట్ వాల్యూమ్ ద్వారా ఏ దేశం రెండో అతిపెద్ద స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌గా అవతరించింది?
 1) చైనా 2) యూఎస్ఏ
 3) యూఏఈ 4) ఇండియా
8. ప్రపంచ దత్తత దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఏ రోజున జరుపుకొంటారు?
 1) నవంబర్ 9 2) నవంబర్ 8
 3) నవంబర్ 5 4) నవంబర్ 10
9. అంతర్జాతీయ సైన్స్ అండ్ పీస్ వీక్ ఏటా నవంబర్ 9-15 వరకు నిర్వహిస్తారు. మొదట ఏ సంవత్సరంలో ప్రారంభించారు?
 1) 1986 2) 2000
 3) 2005 4) 1995
10. ఎఫ్ఐహెచ్ అవార్డ్ 2024లో ఎఫ్ఐహెచ్ ప్లేయర్ ఆఫ్ ది ఇయర్ టైటిల్‌ను గెలుచుకున్నారు?
 1) పీఆర్ శ్రీజేష్
 2) మర్మన్‌ప్రీత్ సింగ్
 3) మన్‌ప్రీత్
 4) హర్మన్‌ప్రీత్ కౌర్
11. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, టిక్‌టాక్ వంటి ప్లాట్‌ఫాంలను 16 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు సోషల్ మీడియాను ఉపయోగించకుండా నిషేధించే చట్టాన్ని ప్రవేశపెట్టే యోచనలను ఏ దేశం ప్రకటించింది?
 1) యూఏఈ 2) చైనా
 3) ఆస్ట్రేలియా 4) యూకే

| జవాబులు | | | | |
|---|---|---|---|---|
| 1.1 | 2. 2 | 3.3 | 4.1 | 5. 2 |
| 6.2 | 7.4 | 8.1 | 9.1 | 10. 2 |
| 11.3 | | | | |

1. మహిళల ఆసియా హాకీ చాంపియన్స్ ట్రోఫీ 2024కు ఏ నగరం ఆతిథ్యం ఇచ్చింది?
 1) జైపూర్ 2) లక్నో
 3) రాయ్‌గిర్ 4) ఇండోర్
2. ఇటీవల మరణించిన పండిట్ రామ్‌నారాయణ్ ఏ రంగానికి సంబంధించినవారు?
 1) మ్యూజిక్ 2) పెయింటర్
 3) పాలిటిక్స్ 4) స్పోర్ట్స్
3. కాయకల్ప్ పథకాన్ని ఏ మంత్రిత్వ శాఖ ప్రారంభించింది?
 1) వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ
 2) సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ
 3) ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ
 4) పర్యాటక శాఖ
4. ప్రభుత్వ ఆసుపత్రుల్లో 14 ఏళ్లలోపు పిల్లలకు ఉచితంగా క్యాన్సర్ చికిత్సను ప్రకటించిన దేశం ఏది?
 1) నేపాల్ 2) శ్రీలంక
 3) భూటాన్ 4) మయన్మార్
5. బ్యాంకాక్ డిక్లరేషన్‌పై సంతకం చేయడంతో బే ఆఫ్ బెంగాల్ ఇనిషియేటివ్ ఫర్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోపరేషన్ ఏ సంవత్సరంలో స్థాపించారు?
 1) 1967 2) 1978
 3) 1997 4) 2003
6. 2024, నవంబర్‌లో సుప్రీంకోర్టుకు భారత ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు?
 1) సంజీవ్ ఖన్నా
 2) సాయి స్పందన
 3) కే మహదేవన్
 4) గౌరీ కశ్యప్
7. వరల్డ్ ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ ఇండికేటర్స్ రిపోర్ట్ 2024 ప్రకారం 2023లో పేటెంట్‌లను దాఖలు చేయడంలో ప్రపంచంలో భారత్ ర్యాంకు?
 1) 2 2) 4 3) 6 4) 1
8. 2024, నవంబర్‌లో ఉత్తరాఖండ్ జీవనోపాధి మెరుగుదల ప్రాజెక్టు కోసం ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంకు ఎంత రుణాన్ని అందించింది?
 1) USD 100 2) USD 150
 3) USD 200 4) USD 250
9. ఎస్‌పీటీఆర్‌టీసీ-25ని కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియా ఎక్కడ ప్రారంభించారు?
 1) న్యూఢిల్లీ 2) ముంబయి
 3) చెన్నై 4) బెంగళూరు
10. ఇండియన్ పౌల్ట్రీ ఎక్విప్‌మెంట్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ నవంబర్ 27 నుంచి ఏ నగరంలో మూడు రోజుల పౌల్ట్రీ ఎక్స్‌పోను నిర్వహించింది?
 1) హైదరాబాద్ 2) ముంబయి
 3) న్యూఢిల్లీ 4) షిల్లాంగ్
11. కర్ణాటక రెజ్లింగ్ అసోసియేషన్ డిసెంబర్ 6 నుంచి 8 వరకు ఏ నగరంలో 2024 సీనియర్ నేషనల్ చాంపియన్‌షిప్‌ను నిర్వహిస్తుంది?
 1) బెల్జియం 2) బెంగళూరు
 3) హుబ్లి 4) మంగళూరు
12. థాయ్‌లాండ్‌కు బ్రాండ్ అంబాసిడర్, గౌరవ పర్యాటక సలహాదారుగా ఎవరు నియమితులయ్యారు?
 1) బోమన్ ఇరానీ 2) సోనుసూద్
 3) సచిన్ 4) చిరంజీవి
13. స్పేస్‌క్రాఫ్ట్ థర్మల్ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు కోసం ఐఐటీ మద్రాస్ ఏ సంస్థతో కలిసి పని చేసింది?
 1) డీఆర్‌డీవో 2) స్పేస్-ఎక్స్
 3) ఎస్ఎస్‌సీఆర్ 4) ఇస్రో
14. 55వ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియాలో ప్రముఖ ఫిల్మ్ మేకర్ ఫిలిప్ నోయ్స్‌ను ప్రతిష్ఠాత్మక సత్యజిత్ రే లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డుతో సత్కరించనున్నారు. అతను ఏ దేశానికి చెందినవాడు?
 1) కెనడా 2) ఫిన్లాండ్
 3) ఆస్ట్రేలియా 4) డెన్మార్క్
15. నెట్‌వర్క్ రెడీనెస్ ఇండెక్స్ 2024 లో భారత ర్యాంకు?
 1) 37 2) 42 3) 49 4) 55
16. ఇ-డాకి పోర్టల్ ఏ రంగానికి సంబంధించింది?
 1) Live stock
 2) Food processing
 3) Consumer complaints
 4) Income tax
17. నేషనల్ క్వాంటం మిషన్ కింద ఎన్ని మార్గదర్శక స్టార్టప్‌లు ఎంపికయ్యాయి?
 1) 6 2) 7
 3) 8 4) 9
18. అంతర్జాతీయ గీత మహోత్సవ్ 2024 ఎక్కడ జరిగింది?
 1) కురుక్షేత్ర 2) కాశీ
 3) కేదార్‌నాథ్ 4) రామేశ్వరం
19. 2024-29 కుటీర, గ్రామీణ పరిశ్రమల విధానాన్ని ఏ రాష్ట్రం ప్రారంభించింది?
 1) రాజస్థాన్ 2) ఉత్తరప్రదేశ్
 3) గుజరాత్ 4) హర్యానా
20. గత మూడేళ్లలో అత్యధిక సైబర్ క్రైమ్ కేసులు నమోదైన రాష్ట్రం?
 1) మహారాష్ట్ర 2) తమిళనాడు
 3) కర్ణాటక 4) తెలంగాణ

| జవాబులు | | | | |
|---|---|---|---|---|
| 1.3 | 2.1 | 3.3 | 4.1 | 5. 3 |
| 6.1 | 7.3 | 8. 3 | 9.1 | 10.1 |
| 11.2 | 12.2 | 13.4 | 14.3 | 15.3 |
| 16. 3 | 17. 3 | 18. 1 | 19.3 | 20.4 |

సత్యనారాయణ
టాపర్స్ ఇన్‌స్టిట్యూట్, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్
9652578639

